# తండాల సమగ్రాభివృద్ధికి కృషి

- ఏటా రూ.కోట్లతో ప్రగతి పనులు
- గిరిజనుల ఆకాంక్షలను నెరవేర్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే..
- ఎస్టీ వర్గీకరణ పేరుతో రేవంత్‌రెడ్డి కుట్ర
- తండాల బాటలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు


మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో పార్టీలో చేరుతున్న కాట్రపల్లి కార్యకర్తలు

రాయపర్తి, అక్టోబర్ 5 : గిరిజన తండాలన్నింటిని పట్టణాలకు దీటుగా సమగ్రాభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఏటా రూ.కోట్ల నిధులతో ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖామాత్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. తండా బాట కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని గిరిజన గ్రామ పంచాయతీలు అయిన అవుసులకుంట తండ, సూర్యా తండ, బాలాజీ తండ, బాలునాయక్ తండా, జయరాంతండ(ఎస్), దుబ్బతండా, పానీష్‌తండాలో వరంగల్ అదనపు కలెక్టర్ అశ్వనీ తానాజీ వాఖడేతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా తండాల్లో రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నూతనంగా చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, భూమిపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో సర్పంచ్‌ల అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక సమావేశాల్లో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని గిరిజన తండాల తలరాతలు మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాటి పాలకులు, రాజకీయ పార్టీలు గిరిజనులను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే చూశాయన్నారు. గత పాలకులు చూపిన వివక్ష కారణంగానే గిరిజనులంతా అటవీ ప్రాంతాలు, గ్రామాలకు దూరంగా వ్యవసాయ క్షేత్రాల్లో స్థిర నివాసాలను ఏర్పరచుకుని జీవనాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. వేలాది జనాభా ఉన్న గిరిజన తండాలన్నీ గ్రామాలకు ఆవాసా ప్రాంతాలుగా ఉన్నాయే తప్ప ఏనాడు ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు కాలేదన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనా పోరాటంలో సుధీర్ఘ కాలంపాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రజల అవసరాలు, ఆకాంక్షలను గుర్తించిన సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు కాగానే గిరిజన తండాలను ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించి వారి ఆత్మ గౌరవాలను రెట్టింపు చేశారన్నారు. మా తండాల్లో మా రాజ్యం అన్న నినాదాన్ని నిజం చేసి చూపించిన సీఎం కేసీఆర్‌కు మండలంలోని అన్ని గ్రామాల గిరిజనులంతా రుణపడి ఉంటారన్నారు. భవిష్యత్తులోనూ గిరిజన తండాలు, గూడాలు బీఆర్ఎస్‌కు తమ సంపూర్ణ మద్దతును తెలుపాలని కోరారు. అనంతరం తండాలలోని గిరిజనులతో ఆయన నేరుగా మాట్లాడుతూ సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. విడుతల వారీగా సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.

**ఎస్టీల వర్గీకరణకు రేవంత్‌రెడ్డి కుట్రలకు తెర..**

పీసీసీ ఛీఫ్ రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని ఆదివాసీలు, గిరిజనుల మధ్య చిచ్చు పెట్టేందుకు ఎస్టీల వర్గీకరణల పేరుతో కుట్రలకు తెర తీస్తున్నాడని మంత్రి ఎర్రబెల్లి ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై ఏనాడు పెదవి విప్పని ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీలు ఎలక్షన్లు సమీపిస్తున్న తరుణంలో ప్రజలకు మాయ మాటలు చెబుతూ ఓట్లు దండుకునేందుకు వస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను ఉచితంగా అందజేస్తుంటే ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ, రేవంత్‌రెడ్డి తాము అధికారంలో రాగానే వ్యవసాయ రంగానికి కేవలం మూడు గంటల కరెంట్ సరఫరా చేస్తామని చెబుతున్నారన్నారు. మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను నమ్మించేందుకు వస్తున్న ప్రతిపక్ష పార్టీలను ప్రజలు పాతర పెట్టాలని కోరారు.

**బతుకమ్మ చీరెలు, లంచ్ బాక్స్‌ల పంపిణీ....**

మండలంలోని తండాల్లో పర్యటించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు రాష్ట్ర ప్రభుత్వం ఏటా ఆడపడుచులకు అందిస్తున్న బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. అనంతరం ఎర్రబెల్లి దయాకర్‌రావు చారిటబుల్ ట్రస్ట్ ఆర్థికసాయంతో మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి కూలీలకు ఉచితంగా లంచ్ బాక్స్, స్టీల్ వాటర్ బాటిల్, బ్యాగులను మంత్రి అందజేశారు. కాగా, దుబ్బతండాలో సిర్పూర్ కాగజ్‌నగర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్పతో కలిసి మంత్రి పర్యటించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జి గుడిపూడి గోపాల్‌రావు, పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, జడ్పీటీసీ రంగు కుమార్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్ల సుధీర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, నాయకులు పూస మధు, కుందూరు రాంచంద్రారెడ్డి, జక్కుల వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మూడు రంగమ్మ, మునావత్ అమ్మి మాంజ్యానాయక్, మునావత్ వెంకన్న, బానోత్ కౌసల్య హనుమానాయక్, బానోత్ జగన్‌నాయక్, బానోత్ పద్మా రవినాయక్, దేదావత్ కమలమ్మ వెంకన్న, బానోత్ భద్రునాయక్, తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, ఎంపీవో తుల రామ్మోహన్, ఏవో గుమ్మడి వీరభద్రం, పంచాయతీరాజ్ డీఈ వాసం బాబూరావు, ఏఈలు శేషం కిరణ్‌కుమార్, శ్రీప్రియ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ వేణు, ఏఈలు అనూష, శివప్రసాద్, పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు ఎనగందుల యాకనారాయణ, గారె నర్సయ్య, లేతాకుల యాదవరెడ్డి, గుగులోతు జాజునాయక్, చెవ్వ కాశీనాథం, చిన్నాల రాజబాబు, భాషబోయిన సుధాకర్, పెదగాని సంతోష్‌కుమార్, గూడెల్లి శ్రీనివాస్, అనంతుల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన కాట్రపల్లి, పెర్కవేడు కార్యకర్తలు**

పాలకుర్తి నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీలను గల్లంతు చేయాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం హనుమకొండలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బూడిద వెంకన్న, రాంపెల్లి శ్రీను, మహ్మద్ సలీం, గుండ్లపల్లి యాకాంత, బూడిద రఘుపతి, ప్రజాపతి, గాదె రాజు, పెర్కవేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు దొనగాని అశోక్‌కుమార్, ముంజ యాకయ్య, బీజేపీ నాయకులు కూన యాదగిరి తదితరులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి ఎర్రబెల్లి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరుతున్న కార్యకర్తలు, నాయకులందరికి భవిష్యత్‌లో సముచిత స్థానం ఉంటుందన్నారు. అన్ని వేళల్లో కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు చిన్నాల తారాశ్రీ రాజబాబు, బోనగిరి ఎల్లయ్య, ఎంపీటీసీ బండి అనూషా రాజబాబు, గ్రామ పార్టీల అధ్యక్షులు బొమ్మెర వీరస్వామి, మండల శ్రీధర్, మాకినేని పెద్ద కృష్ణారావు, మంగిశెట్టి రాజు, ఆకుల సమ్మయ్య, కుల్లా వెంకన్న, భాషబోయిన సుధాకర్, వేముల రమేశ్, ఉండాడి సతీశ్‌కుమార్, మహ్మద్ గుంషావలి, రాంపెల్లి రాజాలు, భూడిద శ్రీధర్, రాజేందర్, అనిల్, సోమయ్య, సిరికొండ వెంకన్న, గాదరి వెంకన్న, యాకయ్య, సురేందర్ పాల్గొన్నారు.


గీసుగొండ : బీఆర్ఎస్‌లో చేరిన వారిని ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చల్లా

## కాంగ్రెస్‌వి మోసపూరిత మాటలు

**పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

నడికూడ, అక్టోబర్ 5 : కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలు నమ్మొద్దని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నడికూడలో రూ.2.13కోట్లతో నిర్మించిన తహసీల్దార్ కార్యాలయం, రూ.20లక్షలతో ధర్మారం, ముస్త్యాలపల్లి, చౌటుపర్తి గ్రామాల్లో నూతన జీపీ కార్యాలయాలను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 60 ఏళ్లుగా పాలించి, రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిందన్నారు. వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. సీఎం కేసీఆర్ 9 ఏళ్లలో రాష్ట్రంలో వెలుగులు నింపారన్నారు. వారు పాలిస్తున్న రాష్ట్రాల్లో అమలు చేయకుండా ఇక్కడ ఎలా చేయగలరని ప్రశ్నించారు. జనధన్ ఖాతాల్లో ప్రజలకు డబ్బులు వేస్తామని చెప్పి ప్రధాని మోదీ మొండి చెయ్యి చూపించారన్నారు. ఎన్నికల ఓట్ల కోసం గ్రామాల్లో తిరిగే ఇతర పార్టీ నాయకులను నిలదీయాలన్నారు. అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరసలో నిలబెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలను పొందాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉండాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గోల్కొండ ఉమాదేవి సదానందం, బొట్ల సంధ్యా రవి, గూడెం కృష్ణమూర్తి, ఎంపీపీ మచ్చ అనసూర్య, ఏసీపీ కిశోర్, ఏఎంసీ చైర్మన్ తిప్పని హైమావతీ సత్యనారాయణ, ఎంపీటీసీలు అప్పం చేరాలు, మేకల సతీశ్, తహసీల్దార్ నాగరాజు, పార్టీ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి గణపతిరెడ్డి, మాదారం సొసైటీ చైర్మన్ నల్లెల లింగమూర్తి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు తిప్పర్తి సాంబశివారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**నూతన మున్సిపాలిటీ భవనం పరిశీలన**

పరకాల : ప్రారంభానికి సిద్ధమైన నూతన మున్సిపాలిటీ భవనాన్ని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పూర్తి చేయాల్సిన పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 9న మంత్రి కేటీఆర్ పరకాల పట్టణంలో పర్యటించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నూతన మున్సిపాలిటీ భవనంతోపాటు పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని చెప్పారు. అందుకు అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీ భవనంలో చేపట్టాల్సిన పెండింగ్ పనులను రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీ భవనం ప్రారంభమైతే ప్రజలకు మెరుగైన పాలన అందుతుందన్నారు. కార్యక్రమంలో వరంగల్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, దళితబంధు పట్టణ కోఆర్డినేటర్ సోదా రామకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, పలువురు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో పలువురి చేరిక**

గీసుగొండ : గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గీసుగొండ మండలం అనంతారం గ్రామానికి చెందిన బీజేపీ గ్రామ అధ్యక్షుడు దూడె దిలీప్, యూత్ అధ్యక్షుడు చీర సందీప్, యూత్ ఉపాధ్యక్షుడు ఎండీ పాషా, ప్రధాన కార్యదర్శి పోతరాజు అరుణ్, నాయకులు ఇనుముల వంశీ, మంద దినేశ్, పోతరాజు స్వామి, దూడె శ్రీకాంత్, చిరంజీవి, మంద నాగయ్య, ఎండీ రహీంలతోపాటు మరికొంత మంది ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్, వైఎస్ ఎంపీపీ రడం శ్రావ్య, నాయకులు భరత్, జూలూరి లెనిన్‌గౌడ్ పాల్గొన్నారు.

# వర్ధన్నపేటను ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

- మీ ఇంటి బిడ్డను మూడోసారి ఆశీర్వదించండి
- తెలంగాణలోనే అందరికీ న్యాయం
- ఎమ్మెల్యే అరూరి రమేశ్
- మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు


ఎంపీడీవో కార్యాలయ భవనం పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్

ఐనవోలు, అక్టోబర్ 5 : 'మీ ఇంటి బిడ్డను.. ముచ్చటగా మూడోసారి ఆశీర్వదించండి.. నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. మండల వ్యాప్తంగా 14 గ్రామాల్లో రూ.49.9 కోట్లతో అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఐనవోలు మల్లికార్జునస్వామి దేవాలయంలో ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణం, రేకుల షెడ్డు నిర్మాణం, కల్యాణ కట్ట, పున్నేల్ క్రాస్ వద్ద ఆర్చి, కోనేరు, కల్యాణమండపం, అద్దాల మండపం, ఆఫీసు బిల్డింగ్ పనులను డీసీసీబీ మార్నేని రవీందర్‌రావుతో కలిసి ప్రారంభించారు. అలాగే, బతుకమ్మ చీరెలు, కేసీఆర్ క్రీడా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అరూరికి మహిళలు, గ్రామస్తులు, నాయకులు కోలాటలు, డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అరూరి రమేశ్ మాట్లాడుతూ గత పాలకుల హయాంలో మన గ్రామం, మన ప్రాంతం ఎలా ఉండేది? ఇప్పుడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఎలా ఉందో కండ్ల ముందు కనిపిస్తోందన్నారు. ప్రజలే ఆలోచించి అభివృద్ధి, సంక్షేమాన్ని అందించిన ప్రభుత్వాన్ని ఆశ్వీదించాలని కోరారు. 70 ఏళ్ల పాలనలో చేయని అభివృద్ధిని ఇప్పుడు చేస్తామని కొందరు వస్తున్నారని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు మాట్లాడుతూ 70 ఏళ్లు పాలించిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు కొత్త సీసాలో పాత మందు అన్నట్లుగా మళ్లీ వస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రాలో అధికారంలో ఉన్న ఆయా పార్టీలో అక్కడ అమలు చేయని పథకాలను తెలంగాణలో అధికారంలోకి వస్తే అమలు చేస్తామని నమ్మబలుకుతున్నారన్నారు. వీరి తీరు కూట్లే రాయి తీయ్యనోడు.. ఏట్లే రాయి తీస్తానని చెప్పినట్లు ఉందన్నారు. ముందు ఆ రెండు పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలు చేసిన తర్వాతే తెలంగాణలో చేస్తామని హామీ ఇస్తే బాగుటుందని హితవు పలికారు. మరింత అభివృద్ధి జరగాలంటే ముచ్చటగా ముడోసారి ఎమ్మెల్యేగా అరూరి రమేశ్, సీఎంగా కేసీఆర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మధుమతి, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు, మండల రైతుబంధు సమితి కోఆర్డినేటర్ సంపత్‌కుమార్, జడ్పీ కోఆప్షన్ మెంబర్ ఉస్మాన్‌అలీ, వైస్ ఎంపీపీ మోహన్, ఈవో నాగేశ్వర్‌రావు, సొసైటీ వైస్ చైర్మన్లు చందర్‌రావు, జిల్లా ఆత్మ కమిటీ డైరెక్టర్లు రాజులు, పార్టీ మండల అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, నియోజకవర్గ అధికార ప్రతినిధి రవీందర్, సొసైటీ డైరెక్టర్లు శ్రీనివాస్, కుమార్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.